

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

శనివారం,6 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## ప్రజలు సంతృప్తి చెందేలా

# అభివృద్ధి, సంక్షేమం

- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు సబ్ కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పౌరసరఫరాలుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్టు రైసుకార్డులు పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్ధసారథి ముఖ్య అతిధిగా పాల్గొని,స్మార్టు రైసు కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ అధికారం ఇస్తే అభివృద్ధి వైపు నడపాలని, విధ్వంసం వైపు కాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని సమాజంలో గౌరవంగా జీవిస్తున్నారన్నారు. ఒక కిలో బియ్యం 35రూపాయలకు కొనుగోలు చేసి నిరు పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం సుమారు 14 లక్షలు కోట్ల అప్పుల చేసి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ఇటువంటి పరిస్థితిలో ఆర్థిక పరిస్థితి సహకరించక పోయినా,మంచి పరిపాలన దక్షత కలిగిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని పరిస్థితులను చక్కదిద్దుతూ సంక్షేమం,అభివృద్ధిని కొనసాగించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. సామాజిక

- తరువాయి 2లో..

## దేశ నిర్మాణంలో

# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు





**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో భీమవరం ఏ.యస్.ఆర్. నగర్ శ్రీ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రము నందు నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా స్థానిక శాసనసభ్యులు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు వ్యవహరించగా ముఖ్య అతిథులుగా రాష్ట్రశాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు, శాసనమండలి సభ్యులు బొర్రా గోపీమూర్తి, రాష్ట్ర మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్పర్సన్ పీతల సుజాత, ఆంధ్రప్రదేశ మత్స్యకార సంక్షేమ ,ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ కొల్లి పెద్దిరాజు,ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధికార్పొరేషన్ పద్మనాభుని మురళీ మోహన్, విశిష్ట అతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తదితరులు పాల్గొన్నారు. తొలుత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రశాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యాధికుడు అయిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి ఎంతో వన్నె తెచ్చారన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రతి ఒక్కరు వారి గురువులను, టీచరుగా ఉన్నవారువారి గురువులను సత్కరించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జాతి,దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంత కీలకమని అన్నారు. సినిమాలలో దయచేసి ఉపాధ్యాయులను వ్యంగంగా, తప్పుగా చిత్రీకరించ వద్దని తెలిపారు. విద్యార్థులను ప్రవర్తనలో ఆదర్శంగా తీర్చిదిద్దడం,చెడును, అజ్ఞానాన్ని తొలగించే బాధ్యత

- తరువాయి 2లో..

## యూరియా పంపిణీ, రైతుల సందేహాల నివృత్తి కోసం

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో 2867 మెట్రిక్ టన్నుల



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో యూరియా పంపిణీ, రైతుల సందేహాల నివృత్తి కోసం ఏలూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. రైతులు యూరియా పంపిణీకి సంబంధిం చిన సమాచారంతో పాటు వ్యవసాయ సంబంధిత తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 85004 21967 89850 21117 ఫోన్ నంబర్లను సంప్రదిం చవచ్చునని కలెక్టర్

- తరువాయి 2లో..

## పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి

# ఉపఎన్నిక జరిగే అవకాశం

- డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు



**ఉండి,మేజర్‌న్యూస్:** పులివెందులలో ఇటీవల జడ్ పిటిసి స్థానానికి జరిగిన ఎన్నిక కాకుండా అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందని ఏపీడిప్యూటీ స్పీకర్,ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు పేర్కొన్నారు. . కాళ్ల మండలం పెద్దఅమి రంలోని తన కార్యాలయంలో ఏపీ డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. 60 రోజులు పాటు అసెంబ్లీ సమావేశాలకు రాకపోతే శాసనసభ సభ్యత్వం రద్దు అవుతుందని, అదిమనచేతిలో ఉండదని తెలిపారు. ఒక శాసనసభ్యుడిగా శాసనసభ సమావేశాలకి రాకుండా ఉండడంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శాసనసభ్యుడిగా ఆ పదవికి అనర్హుడవు తారని అన్నారు. వయసులో జగన్మోహన్ రెడ్డి కన్నా పెద్దవాడిగా రాజకీయంలో ఆయనకి ఉన్న అనుభవం నాకులేకపోయినా శాసనసభ ఉప సభాపతిగా శాసనసభకు అందరూ రావాలని నేను కోరుకుంటున్నాను అనితెలిపారు. ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇస్తారు కానీ ప్రభుత్వం ఇవ్వదని, ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని జగన్మోహన్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ప్రతిపక్షం కావాలంటే కనీసం 18 సీట్లు కావాలని 11 సీట్లకి ప్రతిపక్ష హోదా ఎక్కడ నుండి వస్తుందని రఘు రామకృష్ణంరాజు ఎద్దేవా చేశారు. గడ్డి తిన్న ఆవు పాలు ఇస్తే ఆపాలు తాగిన కొందరు మనుషులు విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమవరం ఇన్చార్జి పదవి ఆశించి భంగపడ్డ కామన

- తరువాయి 2లో..

## సిఎం,విద్యాశాఖ మంత్రి నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

### అందుకొన్న తేర ప్రసాద్



**విజయవాడ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ద్వారా ఏలూరుకు చెందిన తేర ప్రసాద్ మాస్టారు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. శుక్రవారం విజయవాడలోని జె.కన్వెన్షన్ హాల్లో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి చే అవార్డు స్వీకరించారు. ప్రస్తుతం ఏలూరు రూరల్ మండలంలోని మానూరు గ్రామంలో ఎంపీయుపి పాఠశాల హెచ్ఎం గా పనిచేస్తున్న ప్రసాద్ ఈ అవార్డు అందుకోవడం పట్ల సహచర ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**మొదటిపేజి తరువాయి**

ఉపాధ్యాయులదే అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 16 అణాల తెలుగు వ్యక్తి. 'న్' చివర్లో ఉన్నప్పటికీ కూడా ఆయన సర్వేపల్లి వీరస్వామి,సీతమ్మ దంపతులకు చెందిన తెలుగు హిందూ బ్రాహ్మణ కుటుంబంలో సర్వేపల్లి రాధాకృష్ణయ్యగా జన్మించారని తెలిపారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గురుపూజ మహోత్సవం టీచర్స్ డే సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులకు కేవలం చదువు,జ్ఞానం మాత్రమే కాకుండా సమాజంలో జీవించడానికి కావలసిన సోషల్ స్కిల్స్, ధైర్యం,సహనం,ఓర్పు ఇలాంటి ఎన్నో లక్షణాలను విద్యార్థులకు అందించాలన్నారు.తల్లిని మొదటి గురువు అంటాం,తర్వాత స్థానం గురువుదే అన్నారు.శాసనసభ్యులు,పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత మనల్ని సరైన మార్గంలో నడిపించేది గురువు ఒక్కరే అన్నారు. ఆ గురువుకి మనమందరం కూడా శిరస్సు వంచి నమస్కరించాలన్నారు. గురువు అంటే దైవంతో సమానం, విద్యార్థికి సరైన నడకని బాటని వేసి మంచి సంస్కృతి సంప్రదాయాలను అలవర్చి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే గురువు పాత్ర చాలా అమోఘమైనదన్నారు.మీరు కూడా పిల్లలకి మంచి భవిష్యత్తును చూపించాలి గురువు అంటే దైవం అనే భావం కలిగే విధంగా మీరు ప్రవర్తించాలన్నారు.శాసన మండలి సభ్యులు బొర్రా గోపి మూర్తి మాట్లాడుతూ గత సెప్టెంబర్ ఐదుకి ఒక పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్‌గా పని చేస్తున్నటువంటి నేను ఈ రోజు అదే టీచర్స్ డేకి ఒక చీఫ్ గెస్ట్‌గా శాసనమండలి సభ్యుడుగా ఇక్కడ నిలబడి మాట్లాడుతున్నానంటే ఈరెండు జిల్లాల్లోఉన్నటువంటి నా ఉపాధ్యాయులు అందరూ కూడా నన్ను టీచర్లు ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు ఆ విధంగా ఉపాధ్యాయ మిత్రులందరికీ కూడా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూన్నానన్నారు. సెప్టెంబర్ 5,1988వ సంవత్సరంలో జన్మించినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణన్ఒకతత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయ వేత్తగా పేరు ప్రఖ్యాతలు గడిచారన్నారు.రాష్ట్ర మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్పర్సన్ పీతల సుజాత మాట్లాడుతూ మన జీవితంలో మన విజయానికి మార్గం చూపినటువంటి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు అందరికీ కూడా ఈ రోజున టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులు బత్తి చేసిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ మాట్లాడుతూ విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి విద్యాశాఖ నిరంతర కృషి చేస్తున్నదని తెలిపారు.విద్యాశాఖలో జరుగుతున్న కార్యక్రమాలపై ఈ సందర్భంగా వివరించారు.తొలుత బార్డోలి పాఠశాల,పి ఎస్ఎన్ బాలికల ఉన్నత పాఠశాల, రూట్స్ పాఠశాల,ఎఆర్‌కె ఆర్ మున్సిపల్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతలను విశేషంగా ఆకట్టుకున్నాయి.చివరిగా విద్యారంగంలో విశేష కృషి చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి పూలమాల వేసి,శాలువా కప్పి, మెమెంటో, ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు.ఈ సమావేశంలో మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ పీతల సుజాత, సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఆంధ్రప్రదేశ్ మత్స్యకార సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లి పెద్దిరాజు,ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీమోహన్,శాసనమండలి సభ్యులు బుర్ర గోపి మూర్తి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కె. నాగేశ్వరరావు, కోపరేటివ్ చైర్మన్ నాగరాజు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపిసి పి.వై శ్యాంసుందర్, సహాయ సంచాలకులు సత్యనారాయణ,భీమవరం, తణుకు ఉప విద్యాశాఖ అధికారులు, మధ్యాహ్న భోజనం కోఆర్డినేటర్ కృష్ణారావు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది,ఉత్తమ ఉపాధ్యాయులు,వారి కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో క్వారీలను తక్షణమే మూసివేయాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో రైతులకు నష్టం కలిగిస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్న క్వారీలను తక్షణమే మూసివేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేసారు. రంపచోడవరం మండలం ఫోక్స్‌పేట పంచాయితీ పరిధిలో నర్సాపురం మెటల్ క్వారీపై అధికారులు నిర్లక్ష్యం వీడాలని, నరసాపురం వద్ద నిర్వహిస్తున్న రెండు నల్లరాయి క్వారీల వలన తమ పంట పొలాలకు నష్టం కలుగుతుందని, బాంబ్ బ్లాస్టింగ్ చేయడం వలన ఇళు ్ళ ధ్వంసం అవుతున్నాయని నరసాపురం గ్రామానికి చెందిన క్వారీ బాధితులు అనేకసార్లు రంపచోడవరం ఐటీడీఏ పీవోకు, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వారికి ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను విమర్శించారు. శుక్రవారం నరసాపురం గ్రామంలో బాధిత గ్రామ ప్రజల నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురంలో రెండు నల్ల రాయి క్వారీలు తప్పుడు మార్గంలో సరైన అనుమతులు లేకుండా నిర్వహించబడుతున్నాయని ఆరోపించారు. పీసా చట్టం ప్రకారం గ్రామ అభివృద్ధికి చెందాల్సిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, అంతేకాకుండా ఆ క్వారీల వలన క్వారీ పక్కన ఉన్న రైతులకు నష్టం జరుగుతుందని, బాంబ్ బ్లాస్టింగ్ వలన గ్రామంలో ఇళు ్ళ ధ్వంసం అవుతున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలతోపాటు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినా ఇప్పటివరకు బాధితులకు ఎటువంటి న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. బాధితుల తరఫున ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ న్యూఢిల్లీ వారిని ఆశ్రయించడం జరిగిందని, దీనికి స్పందించిన షెడ్యూల్ తెగల కమీషన్ అల్లూరి జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇవ్వాలని నోటీసులు పంపించడం జరిగిందని కానీ ఇప్పటివరకు జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు ఆ నోటీసు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. రంపచోడవరం వస్తున్న ఐఏఎస్ అధికారులు అందరూ క్వారీ నిర్వహణదారులకే కొమ్ముకాస్తున్నారు తప్ప క్వారీ వల్ల నష్టపోతున్న రైతులకు, బాధిత ప్రజలకు ఏ రోజు అండగా లేరని ఆయన మండిపడ్డారు.మీడియాలో క్షేత్రస్థాయిలో జరిగే పరిస్థితులు విపులంగా ప్రచురించినప్పటికీ అధికారుల్లో మాత్రం చలనం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మార్వో గ్రామస్థాయి విచారణకు వచ్చి పూర్తిస్థాయి గ్రామసభ నిర్వహణ చేయకముందే వెళ్లిపోవడం జరిగిందని, ఆర్ఐ, స్థానిక విఆర్ఓ తప్పుడు పద్ధతిలో విచారణ జరిపి మీ సమస్య పరిష్కారమైంది అంటూ ఫిర్యాదుదారులకు నోటీస్ ఇచ్చి వెళ్ళిపోయారని, ఇది అత్యంత దారుణమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న నరసాపురం నల్లరాయి క్వారీలను నిలుపుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే అధికారుల నిర్లక్ష్యంపై బాధితుల తరఫున ఆదివాసీ సంక్షేమ పరిషత్ న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, బాధిత ప్రజలు కోసు దేవి, శ్రీదేవి, కోటం పండమ్మ, పొడియం అరుణకుమారి, సారపు దుర్గ భవానీ, చోడి అనిల్ కుమార్ దొర, కోటం శివకుమార్ దొర పాల్గొన్నారు.

# సచివాలయాల పరిధిలో వాట్సప్ యాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :**ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 5 లేదా 6 వ తారీఖులలో ఔఞ్ఖ్ఞం ఖజూజూ +శీజవతీఖుఅఎవ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవల పై సచివాలయ స్థాయిలో అవగాహనా కార్యక్రమములు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కే. శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ఆయా సచివాలయాల పరిధిలో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు వాట్సప్ యాప్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రెడ్డి, జగదీష్ తోపాటు పురపాల సంఘ పరిధిలోని 14 వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా అభివృద్ధి, సంక్షేమం

**మొదటిపేజి తరువాయి**

పింఛన్లు రూ4 వేలు, దివ్యాంగులు పెన్షను రూ6వేలు పెంచి అందించడం తో పాటు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు, మంచానికే పరిమిత మైన వారికి రూ15 వేలు పెన్షన్లను అందించడం మన ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమైందని తెలిపారు. ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు, ఎక్కువ మందికి అందించడం లేదన్నారు. అన్న క్యాంటీన్లలో రూ 5 రూపాయిలకే భోజనం అందజేయడం ద్వారా ప్రతిరోజు సుమారు 2.50 లక్షల పేదవారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రైతాంగానికి ఒక సంవత్సరానికి రూ 20 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామన్న హామీ అమల్లో భాగంగా తొలి విడతగా కేంద్ర, రాష్ట్ర సాయంగా రైతులకు రూ7 వేలు అందచేశామని అన్నారు.పిల్లలు బాగా చదువు కుంటేనే కుటుంబం ఆర్థికంగా ఉన్నతంగా ఉంటుందనే ఆలోచన చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ 15 వేలు తల్లికి వందనం పేరిట జమచేయడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం ఆగస్టు 15వ తేదీన స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల్లో మంచి స్పందన వచ్చిందని అన్నారు. ప్రతి మహిళలు పూర్తిగా సద్వినియోగం చేసు కుంటున్నారని, రాష్ట్రంలో దేవాలయాల్లో బాగా రద్దీ పెరిగిందని దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు చెపుతున్నారని తెలిపారు. మత్స్యకారులకు రూ 20 వేలు అందజేశామని, ధీపం పథకం-2 ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు.స్మార్టు రేషను కార్డులు పంపిణీ ద్వారా ఏ సమయంలోనైనా,ఎక్కడ నుండైనా రేషను పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. వృద్ధులకు,దివ్యాంగులకు,శివారు గ్రామాలకు ఇంటి వద్దకే రేషను పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, వివిధ శాఖల అధికారులు, వివిధ మండలాలు ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు,ఎక్కువ సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ, రైతుల సందేహాల నివృత్తి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**మొదటిపేజి తరువాయి**

చెప్పారు.జిల్లాలో ప్రస్తుతం 1647 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. శుక్రవారం జిల్లాకు 3 రాక్ పాయింట్ల ద్వారా 1220 మెట్రిక్ టన్నుల యూరియా చేరిందన్నారు.మొత్తం మీద జిల్లాలో ప్రస్తుతం 2867 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులోఉందన్నారు.జిల్లాలో ఎరువులకు రైతులకు సరఫరాకు ఎటువంటి సమస్య లేదని, రైతులకు సంబందించి ఎటువంటి సమస్యలనైనా త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు.

# పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక జరిగే అవకాశం

**మొదటిపేజి తరువాయి**

నాగేశ్వరరావు అందుకు ఒక ఉదాహరణ అని వారు తెలిపారు. భీమవరం నుండి విస్సాకోడేరుకి నీరు అందిస్తే నిరాహార దీక్ష చేపడతానన్న కామన నాగేశ్వరరావు అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. భీమవరం నుండి విస్సా కోడేరుకు నీరు ఇచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నానని నిరాహార దీక్ష చేసేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. మీ నిరాహార దీక్షకు ఎవ్వరు అడ్డుపడరని, దానికి నేను హామీ ఇస్తున్నాను అని, చచ్చే వరకు నిరాహార దీక్ష చేసుకోవచ్చని ఆయన ఎద్దేవ చేశారు. పోలవరం నీరు రాయలసీమకు తరలిస్తే ఎవరైనా అడ్డుపడ్డారా? ఎందుకంటే వాళ్లు మనుషులు కాబట్టి అడ్డుకోలేదని వారన్నారు. ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పి మిమ్మల్ని పక్కన పెట్టారని,ఇంకా మారకపోతే భవిష్యత్తులో మరింత బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. వై నాట్ 175 అన్నారు కానీ మీ దుర్మార్గపు పాలన చూసి 11 సీట్లే ఇచ్చి ప్రజలు పక్కన పెట్టారని, ఇప్పటికైనా మారాలని,ప్రజా సంక్షేమం కోసం పోరాడాలని హితోపలికారు. అలా కాకుండా అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సింగిల్ నెంబర్ కే ప్రజలు పరిమితం చేస్తారని,అది గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

# బ్లెస్సింగ్ బేతేలు చర్చ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

**– సర్పంచ్ ఆరేపల్లి**




**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి తోటపల్లి గ్రామంలో శుక్రవారం బ్లెస్సింగ్ బేతేలు చర్చ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిన్నట్లు,ఈ క్యాంపులో గ్రామ మరియు పరిసర ప్రాంత గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకుని, ఉచిత మందులు పొందిన్నట్లు నూజివీడు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు, తోటపల్లి గ్రామ సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆరేపల్లి మాట్లాడుతూ బ్లెస్సింగ్ బేతేలు చర్చ్ పాస్టర్ సాల్మన్ రాజు మరియు చర్చి పెద్దలుతో మన గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయ మని,అదే విధంగా కార్పొరేట్ స్థాయి వైద్యులు సామాజిక స్పృతం తోటపల్లిలో మెడికల్ క్యాంపు నిర్వహించి, వైద్య పరీక్షలు జరిపి ఉచితం మందుల పంపిణీ చేయడం జరిగిందని, వారికి ధన్యవాదాలు తెలియజేసారు.ప్రభుత్వాలు బాధ్యతతో సామాజిక స్పృహతో వైద్య సేవలను గ్రామస్థాయిలో విస్తరించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయడం జరిగిందని తెలిపారు.ఈ వైద్య శిబిరానికి అతిథిగా పాల్గొన్న ఆగిరిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శుభ శేకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా పరిసరాల పరిశుభ్రతతో వ్యక్తిగత శుభ్రతతో ఉండాలి అని మానసికగా ఆరోగ్యవంతంగా ఉండాలని, మానసిక రుక్మతులు తొలగించుకున్న రోజున ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, అదేవిధంగా భౌతికంగా మానసికంగాఆరోగ్యవంతంగా ఉండాలని,అందుకోసం కార్పొరేట్ స్థాయి వైద్యులు తోటపల్లిలో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు హితువు పలికారు.అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా మంచి అలవాట్లతో మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, అనారోగ్య బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి లక్ష్యం

**– రూ.70 లక్షలతో రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం కొత్తపూసమర్రు గ్రామంలో శుక్రవారం సుమారు రూ.70 లక్షల రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజిబాబు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ కొత్తపూసమర్రు నుంచి తోకతిప్ప వరకు 700 మీటర్లతో పాటు మరో 1.8కిలో మీటర్ రోడ్డు పనులు సుమారు రూ.70 లక్షలతో జరుగుతాయని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వంపెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తుందని, ప్రతి గ్రామంలో సుమారు రూ 5 నుంచి 10లక్షలతో సిసి రోడ్లను కూడా వేయిస్తామని అన్నారు. అన్ని గ్రామాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి మండల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామస్థులు,పెద్దలు,కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు,వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం సందర్బంగా

**– కలెక్టర్ చే అవార్డ్స్ అందుకున్న ఉపాధ్యాయులు**



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు ఉపాధ్యాయులు శుక్రవారం భీమవరంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నుండి అవార్డ్స్ అందుకున్నారు. ఎస్.జి.టి కేటగిరిలో ఆలమూరు మండల పరిషత్ మోడల్ స్కూల్ నుండి యాళ్ళ శోభారాణి, మాముదూరు మండల పరిషత్ మోడల్ స్కూల్ నుండి డి.ఎన్.వి. సత్యనారాయణ, డి.నరసింహారావు, పొలమూరు మండల పరిషత్ మోడల్ స్కూల్ నుండి వి.ఎస్.ఎల్. హయగ్రీవా చార్యులు, స్కూల్ అసిస్టెంట్ కేటగిరి లో సోమరాజు ఇల్లింద్రపర్రు జిల్లా పరిషత్ హై స్కూల్ బి.ఎస్.ఉపాధ్యాయిని కే.ఉమా మహేశ్వరి అవార్డ్స్ అందుకున్నారు.

ఈ ఐదుగురు ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులతో పాటు మండల తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీఓ ఎం.ఎస్. ప్రభాకర రావు తదితరులు అభినందించారు.

# కేంద్ర సబ్సిడీ కుదింపులో భాగంగానే యూరియా కొరత



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం యూరియాపై సబ్సిడీ తగ్గించుకునేందుకు చేస్తున్న కుట్రలో భాగంగానే యూరియా దిగుమతి చేసుకోకుండా కొరత సృష్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తీవ్రంగా విమర్శించారు.గురువారం ఏలూరులోని అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్‌తో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం యూరియా పై సబ్సిడీని కుదించి వేసిందన్నారు. రాష్ట్రానికి సరిపడా యూరియా అందించని కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం తగదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సొసైటీలు, ఎరువుల షాపులు ముందు రైతులు క్యూలు కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.పైగా ఇప్పుడు ఆధార్‌తో లింకు పెట్టి యూరియా ఇస్తామని చెప్పడం సరికాదన్నారు.రైతులకు అవసరమైన యూరియా ను అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

– గుంతకల్లు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి –

అనంతపురం జిల్లాలో సోలార్ ఎనర్జీ కంపెనీలకు సేకరిస్తున్న భూములు పరిశీలనకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డికి గుంతకల్లు ఎమ్మెల్యే జి.జయరాం ఫోన్ చేసి దూషించడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. దురుసుగా, అవమానకరంగా మాట్లాడిన గుంతకల్లు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## సమాజ దిశా నిర్దేశకులు ఉపాధ్యాయలే : డిఎస్పి ప్రసాద్



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** బాలలలో విజ్ఞాన జ్యోతిని వెలిగించి, భావి భారత పౌరులుగా తీర్చి దిద్ది, సమాజ దశ – దిశ నిర్దేశకులుగా తయారు చేసేది ఉపాధ్యాయులేనని నూజివీడు డి.ఎస్.పి కె.వి.వి. ఎన్.వి.ప్రసాద్ అన్నారు. మండలంలోని తోటపల్లి హీల్ స్కూల్ ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పి ప్రసాద్ మాట్లాడుతూ వందలాది మంది ఇబ్బందులలో బాల,బాలికలను, అంధ బాలలను భావిభారత పౌరులుగా తీర్చి దిద్దుతున్న హీల్ ఉపాధ్యాయ,కార్యనిర్వాహణ సిబ్బందిని ఆయన అభినందించారు. ఉపాధ్యాయులకు ప్రత్యేక మెమెంటోలను, బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఎస్.ఐ. కె. శుభ శేఖర్, హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ యార్లగడ్డ లతా చౌదరి, వైస్ ప్రిన్సిపాల్ మిక్కిలినేని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసు నాయుడును సన్మానించిన అటవీ క్షేత్రాలయ సిబ్బంది



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రఖ్యాతిని ప్రపంచనికి చాటి మరల స్వదేశనికి తిరిగి వచ్చిన వాసుకు అటవీ క్షేత్రాలయం వద్ద సిబ్బంది అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభను ఉద్దేశించి కన్నాపురం రేంజ్ అధికారి ఎస్. కే.వల్లి మాట్లాడుతూ జర్మనీలో జరిగినటువంటి వరల్డ్ ట్రాన్స్నేట్ 2025 రేస్ వాకింగ్ ( 5.కేఎం)లో వెండి పతాకాన్ని అటవీ శాఖ అధికారి (ఎఫ్ఎస్ఓ) సుంకర వాసు నాయుడు సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెడ్ క్వార్టర్ బి.దినేష్, డిఆర్ఓ.జె.ప్రభాకర్, ఎఫ్.ఎస్.ఓ.లు.కరీం, బి.పోస రావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షనర్ల దీర్ఘ కాలిక సమస్యల సాధనకు పోరాటం




**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పెన్షనర్ల దీర్ఘ కాలిక సమస్యల సాధనకు ప్రభుత్వంతో పోరాటం చేయక తప్పదని ఎస్.జి.పి.ఎ. జిల్లా అధ్యక్షులు బి. హరికుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని మార్టేరు రోటరీ భవనంలో జరిగిన మండల పెన్షనర్స్ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి జయంతి చేశారు. నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్టు ఎన్నికల అధికారి,జిల్లా అడ్వైజర్ వి.కే. రామారావు ప్రకటించి,ప్రమాణం చేయించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా తామాడ సత్యనారాయణ, అధ్యక్షులుగా కొత్త సత్యనారాయణ మూర్తి, వైస్ ప్రెసిడెంట్లుగా కోనాల నర్సి రెడ్డి, ఆర్ గణపతి,కే.లక్ష్మీ నారాయణ, కార్యదర్శిగా పి.ఎన్.వి. ప్రసాద్, జాయింట్ సెక్రటరీ లుగా ఎస్.నందన్ కుమార్, పి.సువర్ణ గౌరి,వి.భారతి, కోశాధికారిగా చిర్ల సూర్యనారాయణ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా పడాల కేశవ రెడ్డి,10 మంది ఈసి మెంబెర్స్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అందరు పెన్షనర్లు సంఘంలో చేరు విధంగా సభ్యత్వం పెంచాలని తీర్మానం చేశారు.

# శ్రీ సూర్య జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం





**– అతిథులుగా హాజరైన విప్ నాయకర్,ఆర్డిఓ దాసిరాజు**

**నరసాపురం,మేజర్న్యూస్ :** శ్రీ సూర్య జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ఆర్డిఓ దాసి రాజు ,గజల్ గాంధీలు హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కళాశాల అధ్యాపకులను, గత విద్యా సంవత్సరంలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ఆర్డీవో దాసి రాజుల సమక్షంలో అభినందన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు,వారే దేశానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులను తయారు చేయ గలరని,కళాశాల పూర్వ విద్యార్థుల నుండే గత రెండు సంవత్సరాలలో 35కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడ్డారని తెలియజేశారు. ఆర్డిఓ దాసిరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్ట పడినప్పుడే అద్భుత ఫలితాలు సాధించగలరని, ఇప్పటికే సాధించిన విద్యార్థులు, మరింత ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి సూచన చేశారు. విజయనగరం నుంచి విచ్చేసిన ప్రముఖ గజల్ రచయిత గజల్ గాంధీ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా,విద్యా,ఉద్యోగ,ఉపాధి ప్రణాళిక ఏ విధంగా నిర్మించుకోవాలి, తల్లిదండ్రుల పట్ల వృద్ధాప్యంలో ఏ విధంగా నడుచుకోవాలి అనే అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఏఆర్ఎస్ కుమార్,అకడమిక్ అడ్వైజర్ బి.రామ చంద్రారెడ్డి, డాక్టర్ ఫాజిల్,కె జానకిరామ్,ఆర్.సతీష్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.పుల్లారావు, డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపల్ టి కృష్ణ గుప్తా,వేణుగోపాల్, సిహెచ్. కరుణ కుమార్ ,జె. సుబ్బారావు,డి. సురేష్, రామకృష్ణ ,ఇతర అధ్యాపకులు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుత కళాశాల అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిజె వాహనం ఢీకొనడంతో విరిగిన విద్యుత్ స్తంభం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మండలం లోని పలు గ్రామాల్లో గణేష్ ప్రతిమల నిమజ్జన కార్య క్రమాలు జరిగాయి. ఈ నేపథ్యంలో గురువారం అర్ధ రాత్రి తర్వాత శుక్రవారం తెల్లవారు జామున సుమారు 4 గంటల సమయంలో పెనుమంట్ర రాజీవ్ నగర్ సమీపంలో డి జె వాహనం ఢీ కొనడం వల్ల రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభం విరిగి, ఒరిగినట్లు స్థానికులు శుక్రవారం ఇక్కడ తెలిపారు. పోలీసుల ఆంక్షలు విధించినా ఎక్కడా డి జె మోతలు ఆగకుండా సాగాయని, వాహనాలు వేగంగా నడిపారని వారు అన్నారు. ఇక్కడ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న వాహనం ఆగకుండా వెళ్ళిపోయిందని స్థానికులు ఆరోపించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువులకు సత్కారం



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** గురుపూజోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బీజీబీఎస్ మహిళకళాశాలలో ప్రిన్సిపాల్ నీరజకి, సీనియర్ లెక్చరర్ రాధకి శుక్రవారం సత్కారం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి నూలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతోమంది మేధావులను తయారు చేస్తున్న గురువులను సత్కరించుకోవటం సాంప్రదాయంగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు కోట్ల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్య అనేది దీపంలాంటిది - వెలిగించే వారే ఉపాధ్యాయులు





**– ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** విద్య అనేది దీపంలాంటిది దానిని వెలిగించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేవారే ఉపాధ్యాయులు అని శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బాలరాజు మొదట డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి,వారిని సమాజానికి మార్గదర్శకులుగా, భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకులుగా అభివర్ణించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేస్తూ ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు. ఉపాధ్యాయులు అందించే నిస్వార్థ సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు,విద్యా ప్రమాణాలు,విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై తన ప్రాధాన్యతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వోలు కె.శ్రీనివాస్, బుచ్చియ్య,జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,కూటమి నాయకులు గుడెల్లి లక్ష్మణరావు,పద్ధం వెంకటకృష్ణ,జయవరపు శ్రీరామ్ మూర్తి, పిన్నమనేని మధు,కోలా మధు,పిన్నమనేని సతీష్,చామన శేఖర్,కొట్టె శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పి.రాజవరం టిడిపి గ్రామ కమిటీ రాజీనామా



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని పి.రాజవరం టిడిపి గ్రామ కమిటీ సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. శుక్రవారం రాజీనామా చేసిన కమిటీ సభ్యులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తమకు తెలియకుండా మండల కమిటీ నాయకులు తమ పేర్లను గ్రామ కమిటీగా అధిష్టానానికి పంపడంతో పదిమంది సభ్యులతో కూడిన గ్రామ కమిటీని అధిష్టానం నిర్ణయించింది. తమ గ్రామ పార్టీ పెద్దలకు తెలియకుండా గ్రామ కమిటీలో తమను వేసినందుకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు కొడవటి పవన్, తంగెళ్ల వెంకటరావు,తాపీ రాజా, బూరుగుపల్లి రాంప్రసాద్, కెల్లా దుర్గమ్మ, అన్నవరపు మహేష్, కొడవటి సత్యనారాయణ,జాస్తి హేమ ,ఉండవల్లి రమేష్ తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో టిడిపి నాయకుల అభీష్టం మేరకు మరల నూతన కమిటీ వేయాలని పార్టీ పెద్దలను వారి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గూడపాటి పుల్లయ్య, జాస్తి సత్యనారాయణ, ఉప్పులూరి శ్రీనివాస్, ఆతుకూరి సూరిబాబు,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైనంత ఎరువులు

**– అధైర్య పడొద్దు : జెసి రాహుల్ కుమార్ రెడ్డి**



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలోని మార్క్ఫెడ్ ఎరువుల గోడౌన్‌ను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు కావలసిన యూరియా,ఇతర ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని,రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. రైతులు వారికి దగ్గరలో గల పిఏసిఎస్ సొసైటీల నందు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా విధంగా రైతులు తమకు సమీపంలో ఉన్న సొసైటీలు,రైతు సేవాసేవ కేంద్రాల నుండి పొందుటకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో ఖతిబ్ కౌసర్ భానో, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, తహసిల్దార్ రాజరాజేశ్వరి, ఎంఏఓ సిహెచ్. రవికుమార్, వీఆర్వో భువన తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నిట్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్, వెల్ఫేర్ డాక్టర్ కే.హిమబిందు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో అమూల్యమైనదని తెలిపారు. గురువే విద్యార్థుల జీవితానికి మార్గదర్శి అని చెప్పారు. విద్యార్థులను అజ్ఞానం నుంచి విజ్ఞానమనే వెలుగులు దిశగా నడిపించేది ఉపాధ్యాయులేనని వివరించారు. ముందుగా భారతరత్న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్‌లు డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ శీనివాసన్, ఆచార్యులు డాక్టర్ పి.శంకర్, డాక్టర్ కార్తికేయ శర్మ,డాక్టర్ అమరేంద్రరెడ్డి, డాక్టర్ పి.కిశోర్, డాక్టర్ ప్రత్యూష, సాస్ అసిస్టెంట్లు సంధ్యారాణి, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** హౌసింగ్ బోర్డ్ శ్రీ చైతన్య పాఠశాలలో వినాయక చవితి నవరాత్రి మహోత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నారులు ఉపాధ్యాయ బృందం ఈ తొమ్మిది రోజులు కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారికి వివిధ రకాలైనటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజు కూడా దంపతులచే విశేషమైనటువంటి పూజా కార్యక్రమాలు జరిపించబడ్డాయి. పాఠశాల ఆవరణలో వినాయక చవితి మహోత్సవములు జరిపించడం ఎంతో ఆనందకరంగా ఉందని పాఠశాల ఏ.జి.ఎం. పార్థసారథి తెలిపారు. ఈ తొమ్మిది రోజులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతోటి ప్రతి ఒక్కరు కూడా స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి కృపాకటాక్షాలు విద్యార్థులు అందరి మీద ఉండాలని వారు భవిష్యత్తులో ఉన్నతంగా ముందుకు వెళ్లాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్ స్వామివారిని వేడుకున్నారు. తొమ్మిది రోజులు పూర్తవుతున్న సందర్భంగా స్వామివారికి వీడ్కోలు పలుకుతూ పుష్పాలంకరణ తో విద్యార్థులు కొలహలాల మధ్య తీన్మార్ సందడితో పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా మారిపోయింది. బాయ్ బాయ్ గణేశ అంటూ వినాయకుడికి వీడ్కోలు పలికారు. ఆర్.ఐ ఉదయ భాస్కర్, కోఆర్డినేటర్ రామారావు, అకాడమిక్ డీన్ మూర్తి ఏవో గంగరాజు,ప్రైమరీ ఇంచార్జ్ రజిని, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి లలిత సమక్షంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలతో వినాయక మధ్యానానికి నాంది పలకగా పార్థసారథి గుమ్మడికాయతో దిష్టి తీసి జల నిమర్జనం కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** రైతులు ఆర్థికంగా ఎదగాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని శివదేవుని చిక్కాల సొసైటీ అధ్యక్షులు వద్దే సోమ చంద్రశేఖర్ చెప్పారు. సకాలంలో రుణాలు చెల్లించిన 842 మంది రైతులకు రూ. 12 లక్షల 54 వేలు శుక్రవారం సొసైటీ ఆవరణలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టులో అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ. 5వేలు చొప్పున అందించినట్లు చెప్పారు. ఈ నెలలో వేడి నీళ్లకు చన్నీళ్లు తోడుగా నగదు ఇస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్, నవంబర్ నెలలో ధాన్యం డబ్బులు రైతులకు వస్తాయని చెప్పారు. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు రాయితీ సొమ్ము వెంటనే అందించడానికి తోడ్పడిన మంత్రి నిమ్మల రామా నాయుడు, సెంట్రల్ బ్యాంక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఎకరానికి ఇన్సూరెన్స్ అందిస్తున్నట్లు చెప్పారు. రైతుల నుంచి రూ 210 వసూలు చేసినట్లు చెప్పారు. రైతులు గత ప్రభుత్వానికి నేటి కూటమి ప్రభుత్వానికి తేడాను గమనించాలని కోరారు. ఇంకా త్రీ మెన్ కమిటీ సభ్యులు దండు కాశీ రాజు, పంచదార వెంకట రంగారావు, కార్యదర్శి మురళీకృష్ణ పాల్గొన్నారు.

## పాత కక్షల నేపథ్యంలో వ్యక్తిపై హత్యాయత్నం



పెదవేగి మేజర్ న్యూస్ :పెదవేగి మండలం భోగాపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఒక వ్యక్తిపై హత్యాయత్నం గ్రామంలో కలకలం రేపింది. దీనికి సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం పాత కక్షల నేపథ్యంలో మండపాక నాగేంద్ర వరప్రసాద్ అనే వ్యక్తిపై పామర్తి రామచంద్రరావు అతని మనుమడు పవన్ సాయిలు కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు .ఈ ఘటన పెదవేగి మండలం భోగాపురం లో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధితుడిని చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. బాధితుడు కత్తులతో దాడి చేసిన వ్యక్తుల బంధువుని 2024 లో కుటుంబ కలహాల నేపథ్యంలో హతమార్చాడు. ఈ నేపథ్యంలోనే మృతుడి తండ్రి మృతుడి కుమారుడు కక్ష సాధింపు చర్యగా నాగేంద్ర వరప్రసాద్ పై దాడికి పాల్పడ్డారు. పెదవేగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# క్రైస్తవ కూటమి ఏర్పాటులో స్వల్ప ఉద్రిక్తత






**పాలకొల్లు,మేజర్ న్యూస్:** క్రైస్తవ కూటమి ఏర్పాటులో చెలరేగిన వివాదం స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. ఇస్సాకు ఫౌండేషన్ పేరిట పాలకొల్లు పట్టణంలో నిర్వహిస్తున్న క్రైస్తవ సభలలో ప్రజలను దైవ సేవకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక క్రైస్తవ సంఘాలు కొద్దిరోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈనేపథ్యంలో శుక్రవారం పాలకొల్లులో జరిగే ఇస్సాకు సభను అడ్డుకుంటామంటూ హలోక్రైస్తవ – చలో పాలకొల్లు అంటూ తెలుగు క్రైస్తవ సంఘాల పరిరక్షణ సమితి ఆందోళనకు పిలుపునిచ్చింది. దీంతో ఉదయం నుంచి పాలకొల్లులోని అడబాల గార్డెన్స్ వద్ద తెలుగు క్రైస్తవ సంఘాలు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్లెక్సీలు, ప్లకార్డులతో ఆందోళన చేపట్టాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పాలకొల్లులో పాస్టర్ ఇస్సాకు నిర్వహించే క్రైస్తవ ఆరాధన,కూడిక సభను విరమించుకోవాల ని నినాదాలు చేశారు. మరోవైపు పాస్టర్ ఇస్సాకు వర్గ పాస్టర్ల ఆధ్వర్యంలో అడబాల గార్డెన్స్ హాల్లో ప్రార్థనా కూటమి కొనసాగుతోంది. వేలాదిగా విచ్చేసిన క్రైస్తవ విశ్వాసకులు ప్రార్థన కూటమిలో పాల్గొన్నారు. ఇదే సమయంలో అడబాల గార్డెన్ బయట స్థానిక క్రైస్తవ సంఘాల ఆందోళన కూడా కొనసాగుతోంది. క్రైస్తవ సంఘాల వివాదం నేపథ్యంలో భారీగా మోహరించిన పోలీసులు పరిస్థితిని చక్కబెడుతున్నారు. పలుమార్లు ఇస్సాకు వర్గ దైవ సందేశకులకు,స్థానిక పాస్టర్లకు వాగ్వాదం, వ్యతిరేక,అనుకూల నినాదాల స్థాయి పెరిగి ఉద్రిక్తత చోటుచేసుకుంది.

## సౌమ్య హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స





**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** స్థానిక బ్రాడీపేట బైపాస్ రోడ్డు నందు గల సౌమ్య హాస్పిటల్‌కు వద్దిపర్రుకు చెందిన కడియం సీతామహాలక్ష్మి కడుపు నొప్పితో బాధపడుతోంది 85 సంవత్సరాలు గల ఆమెకు స్కాన్‌లు చేయించగా కడుపులో గడ్డ ఉంది అని తేలింది. ఆమెకి వైద్యా బృందం డా.లంకలపల్లి గోకుల్ కుమార్,జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ అండ్ శ్రీ లక్ష్మీ సంయుక్తంగా ఆపరేషన్ చేసి విజయ వంతంగా గడ్డను బైటకు తీసి ఆమెను కాపాడారు.

## వాసవి క్లబ్ పాత్రికేయులకు సత్కారం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక గామాస్ కళ్యాణ మండపం నందు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి సందర్భంగా ఈ నెల 1వ తేదీ నుండి 7 వరకు నిర్వహించి వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పాత్రికేయులకు సత్కారం ఏర్పాటు చేశారు. ప్రెసిడెంట్ పాదత్తి శివ నాగేశ్వర రావు సెక్రెటరీ ఖండవల్లి రాఘవేంద్ర ట్రెజరర్ కొండా ప్రకాష్ కమిటీ చైర్మన్ పేర్ల రాము సారధ్యంలో సీనియర్ పాత్రికేయులను పూలదండ వేసి సాలువ తోసత్కరించారు, గాదె జనార్దన్ గుప్తా మాట్లాడుతూ ఎంతో పవిత్రమైనదని వారిని ప్రతి సంవత్సరం సత్కరించుకోవడం ఆనందదాయకం అన్నారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గాది జనార్ధన గుప్తా ఎస్.కామేశ్వర రావు దర్శి శ్రీనివాస్ గుప్తా మాటూరి వివి నరసింహార్తి కొప్పు సుబ్బా రావు పచ్చ గోళ్ళ మూర్తి వై రంగనాయకులు గమిని శ్రీనుమాటూరి కేశవ గుప్తా సంక వెంకట మురళీకృష్ణ టంగుటూరి నాగేశ్వరరావు కారుమూరి కుమారస్వామి రాపాక ప్రవీణ్ భాను మాజేటి సన్ముఖరావు కనుమూరి నరసింహారావు కొనగళ్ళ సత్యనారాయణ మూర్తి గ్రంధి చిన్ని తెల్లాకుల కోటేశ్వరరావు అద్దేపల్లి కృష్ణకుమార్ తాడికొండ రామలింగేశ్వర గుప్త పిరాట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులను హెూల్ సేల్ వ్యాపారస్తులు ఆదుకోవాలి

**– మార్కెటును ఆకస్మికంగా సందర్శించిన జెసి రాహుల్ కుమార్**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం బ్రహ్మానందం రెడ్డి టోకు మార్కెట్ ను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. మార్కెట్‌కు వచ్చిన కర్నూలు ఉల్లిపాయలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న ధరలు గురించి రైతులను హెూల్‌సేల్ వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు ఉల్లిపాయలు ఆక్షన్ విధానంను జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. క్వింటాకు రూ. 1,310 ధర పలకడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లి రైతులు నష్టపోకుండా హెూల్‌సేల్ వ్యాపారస్తులు ముందుకు వచ్చి సాధ్యమైనంత మంచి ధరకు రైతుల నుండి ఉల్లిపాయలను కొనుగోలు చేయాలని వ్యాపారస్తులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. ఈ సందర్భంలో ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో,జిల్లా మార్కెట్ యార్డ్ ఏడి ఎం.సునీల్ కుమార్,తాహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, రైతులు హెూల్‌సేల్ వ్యాపారస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉనికిలి సెక్రటరీని సస్పెండ్ చేయాలి






**– సర్పంచ్ పక్షాన న్యాయవాది ఆమరణ నిరాహార దీక్ష**

**మండవల్లి/కైకలూరు,మేజర్ న్యూస్ :** గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే సర్పంచ్, కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలి. కానీ దీనికి విరుద్ధంగా మండవల్లి మండలం ఉనికిలి పంచాయతీ కార్యదర్శి సజ్జా వెంకట రాధిక పంచాయతీలో జరిగే అభివృద్ధి పనులు విషయంలో సర్పంచ్‌కి సహకరించకపోగా దళిత మహిళ సర్పంచ్ నైన నాపై తిరిగి అవినీతి ఆరోపణలు చేస్తుందని గ్రామ సర్పంచ్ ఇమ్మడి అన్నమ్మ మండవల్లి మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉనికిలి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా 2021 సంవత్సరంలోఎన్నిక కావడం జరిగిందన్నారు. తాను దళిత సర్పంచ్ కావడంతో కార్యదర్శి తనను లెక్కచేయడం లేదన్నారు. గ్రామంలో ఏ అభివృద్ధి పనులు చేయాలన్నా కార్యదర్శి సహకరించక పోవడంతో చేయలేకపోతున్నాను అన్నారు. పంచాయతీకి సంబంధించిన జమా ఖర్చులు, ఆదాయం కానీ,ఎంత నిలవ ఉందని గాని ఎప్పుడు అడిగినా చెప్పలేదు అన్నారు. వచ్చిన నిధులు దేనికి ఖర్చు పెట్టారని ప్రశ్నించిన పట్టించుకోలేదు. తన సొంత ఖర్చులతో అభివృద్ధి పనులు చేసినా కార్యదర్శి బిల్లులు చెల్లించకుండా మానసికంగా ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శిపై అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా,అర్జీలు పెట్టినా న్యాయం జరగలేదన్నారు. న్యాయవాది సరిపల్లి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఉనికిలి గ్రామపంచాయతీ దళిత మహిళ సర్పంచ్ పట్ల అవమానీయ ప్రవర్తనతో అవమానిస్తూ అవినీతి ఆరోపణలు ప్రచారం చేస్తున్న పంచాయతీ కార్యదర్శి సజ్జా వెంకట రాధిక ప్రవర్తనకు సర్పంచ్ పక్షాన తాను ఆమరణ నిరాహారదీక్షకు దిగినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సెక్రెటరీని సస్పెండ్ చేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని న్యాయవాది డిమాండ్ చేశారు.

## మీరా గ్రంథాలయంలో ఆర్ఎస్ వర్ధంతి సభ



**నరసాపురం,మేజర్ న్యూస్ :** కార్మిక ఉద్యమ నేత సిపిఎం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ,మాజీ ఎమ్మెల్యే రుద్దరాజు సత్యనారాయణ (ఆర్ఎస్ ) ప్రథమ వర్ధంతి స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఆర్ యస్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారు పెద్దిరాజు మాట్లాడారు. ఆర్ఎస్ జీవితం పేద ప్రజలు కార్మికులు కర్షకులు కోసమే ఆయన అంకితం చేశారన్నారు. ఆయన తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కార్మిక కర్షక పేద ప్రజల పక్షాన అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించారన్నారు. తొలి తరం కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా భూస్వామ్య పెత్తందారి విధానాలకు పేదపక్ష పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించి జైలు జీవితం కూడా చేశారని గుర్తు చేశారు. నరసాపురం ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గానికి అనేక సేవలు అందించారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మంచిలి నీలకంఠం,పొన్నాడ మల్లేష్, అప్పల నాయుడు, సందక దుర్గారావు,జగన్, సురేష్,జి జ్యోతి,ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సత్కారం



పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక సరస్వతి శిశుమందిర్ లోని ఉపాద్యాయులు దినోత్సవం సందర్భంగా పలువురు ఉపాద్యాయులును సత్కరించారు,కృష్ణ కుమారి,దీపిక,దివ్య కరుణ,జయశ్రీ,రేణుక, ప్రభావతి, రాజేశ్వరి శాలువాలు కప్పి పూలమాలలు వేసి,స్వీట్స్ ఇచ్చి సత్కరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కాకినాడ జిల్లా మహిళా విభాగం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి కర్రా జయ సరిత. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వర రావు,చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు,యువజన విభాగం జిల్లా ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్,సివియర్ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు,రాపాక శివకుమార్, మాజీ ఎ.యమ్.సి డైరెక్టర్ హేమలత పాల్గొన్నారు.

# గురుపూజోత్సవ సంధర్భంగా గురువులకు శుభాకాంక్షలు

**– ముస్లింలకు మిలాధీ ఉన్ నభి మహమ్మద్ జన్మదిన శుభాకాంక్షలు**
**– రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**



**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు సబ్ కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి మంత్రి కొలుసు పార్థసారథి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఆయనే రుషి జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువులు అన్నారు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చామన్నారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు అని అన్నారు. ఆ తర్వాత ఈ లోకంలో ఏలా నడుచుకోవాలో నేర్పి విద్యాబుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడవ గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ,పితృదేవో భవ,ఆచార్య దేవోభవ అన్నారని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు నేటి తరానికి ఆదర్శనీయం అజ్ఞానంతో అరకొర జ్ఞానంతో ఊగిసలాడుతున్న నేటి ఆధునిక తరానికి జ్ఞాన కాంతులతో సన్మార్గం చూపిన యోధుడు మహమ్మద్ ప్రవక్త అన్నారు. ఆయన జన్మదినం ప్రపంచ మంతా గొప్ప పండుగ రోజని అన్నారు.తఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, వివిధ శాఖల అధికారులు, వివిధ మండలాలు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఎక్కువ సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పంపిణీ చేసిన విప్ నాయకర్



**మొగల్తూరు,మేజర్ న్యూస్** :మండలంలోని రామన్నపాలెం, కె.పి.పా లెం నార్త్, కె.పి.పాలెం సౌత్, పేరుపాలెం నార్త్ పేరుపాలెం సౌత్ గ్రామాల లబ్ధిదారుల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శుక్రవారం పంపిణీ చేశారు. లబ్ధిదారుల నివాసాలకు స్వయంగా వెళ్లి మొత్తం రూ.8,92 ,173 విలువైనచెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,వీరమహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతి ప్రదానం



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మండల మానవత శాఖ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్ ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న 16 మంది టీచర్లను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారి ప్రతిభను గుర్తించి వారినీ సత్కరించి సేవలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది అని అధ్యక్షుడు మందపాటి రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో,కార్యదర్శి చంటి,కోశాధికారి రాము,గౌరవ అధ్యక్షులు నక్క బాబి,నిడదవోలు రామా రావు,విఎస్ఎన్ విద్యా సంస్థల అధినేత స్వామి,ముప్పనపల్లి వెంకటేశ్వర,టెలిఫోన్ శేఖర్ ,ఎగ్జిక్యూటివ్ నెంబర్ మట్టి శ్రీను,కంభంపాటి సాయి ,మొదలగు వారు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ నమోదు క్షేత్రస్థాయిలో పరిశీలించిన జేసీ రాహుల్ కుమార్ రెడ్డి



**ఉండి,మేజర్ న్యూస్:** యండగండి గ్రామంలో శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో ఈ క్రాప్ నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు ఎలా జరుగుతున్నది, మండలంలో ఇప్పటివరకు ఎంత శాతం నమోదు ప్రక్రియ జరిగినది అని వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో 10వేల 500 ఎకరాలకు గాను 9 వేల ఎకరాల వరకు ఈ క్రాప్ నమోదు పూర్తి చేయటం జరిగినదని జాయింట్ కలెక్టర్ వివరించగా, మిగిలిన 1,500 ఎకరాలు ఈ క్రాప్ నమోదు త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన రైతులతో ఆయన మాట్లాడారు యూరియా ఏ విధంగా మీకు అందుతుంది అడుగగా మాకు ఇబ్బంది ఏమీ లేదు రైతులు అందరికీ సక్రమంగా యూరియా అందుతుందని అన్నారు.

ఒక్క ఉండి మండలమునకు 570 టన్నులు యూరియా రావడం జరిగిందని, 480 టన్నులు యూరియాను ఇప్పటికే రైతులకు సరఫరా చేయటం జరిగింది అన్నారు. ఇంకా 90 టన్నులు సొసైటీల్లో ఉంది అన్నారు. యూరియా కొరత ఉందని వదంతులను నమ్మవద్దని ఖరీఫ్ కు సరిపడా యూరియాను సొసైటీల ద్వారా రైతులకు అవసరమైన మేర అందజేయడం జరుగుతుందని అన్నారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి నిమ్మల శ్రీనివాస్, ఏఈఓ పరంజ్యోతి, వీఎవోలు ఊర్మిళా, శ్రీనివాసరావు,విఆర్ఓ గణపతి, రైతులు తదితరులు ఉన్నారు.

# బాణాసంచా వ్యాపారస్తులకు ఏ అనుమతి ఇవ్వలేదు






– జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

**పెంటపాడు/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజక వర్గంలో ఇప్పటివరకు బాణాసంచా వ్యాపారాలకు ఏ విధమైన అనుమతులు లేవని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. గత దశాబ్దకాలంలో జట్లపాలెం,కడియద్ద,ఎల్లమెల్లి, ప్రాంతాలలో బాణాసంచా ప్రమాదం వల్ల జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఆర్డీవో తనిఖీలు తర్వాత మాత్రమే అనుమతులు ఇవ్వగలమని,ప్రస్తుతం ఉల్లి ధరలు,యూరియా, ఎరువుల నిల్వలుపై ప్రత్యేక దృష్టిసారించామని రానున్న రోజులలో రెవెన్యూ,అగ్నిమాపక,పోలీస్ ఇతర శాఖలకు చెందిన అధికారుల పర్యవేక్షణ ఉంటుందని వాటి ఆధారంగానే బాణాసంచా వ్యాపారస్తులు అనుమతులు కలెక్టర్ అందజేస్తారని తెలియజేశారు.

– యదేచ్ఛగా అమ్మకాలు –పలు ప్రాంతాల్లో ఇప్పటికే నాటు సరుకు తయారీలు మొదలు కాగా వాటికి సైతం అనుమతులు లేకపోవడం నిబంధనల పాటించకపోవడం పలు విమర్శలకు తావిస్తుందని ప్రజల వాపోతున్నారు. తనిఖీలు నిర్వహించవలసిన అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించాలని కోరుతున్నారు.

– అనధికారిక అక్రమ బాణాసంచా వ్యాపారాలు,నిల్వలు –స్థానిక ఎస్వీఆర్ సర్కిల్ ప్రాంతం నుండి పెద్ద తాడేపల్లి ప్రధాన రహదారులకి ప్రక్కన అనధికారికంగా బాణాసంచా వ్యాపారాలు మొదలు కాగా ఆయా ప్రాంతాలలో బాణాసంచా నిల్వలపై సంబంధించిన అధికారులు దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని ప్రజల వాపోతున్నారు. పరిమితికి మించి బాణాసంచా నిలవల వల్ల ఏదైనా జరగకూడని ప్రమాదం సంభవిస్తే పట్టణానికి సమీపంలో ఉన్న నిల్వల వల్ల పెను ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయని చర్చ సాగుతుంది. పట్టణాభివృద్ధి జరగకము ఒదు నుంచి వినియోగిస్తున్న గోడౌన్ లన్నీ ఇప్పటివరకు కొనసాగిస్తూ రావడం ఫలితంగా జనావాసాలు పెద్ద ఎత్తున నిర్మాణాలు చేసుకోవడం వల్ల ఈ గోడౌన్ల వల్ల పట్టణానికి ప్రమాదం పొంచి ఉంది అనే విమర్శను అధికారులు ఎలా చేదిస్తారో చూడవలసి ఉంది

– జాయింట్ కలెక్టర్ ఆదేశాలు ఖాతరు చేస్తారా ? –ఇప్పటికే బాణాసంచాకు సంబంధించి హోల్‌సేల్ వ్యాపారాలు మొదలు కాగా రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది వీటిపై ఏ స్థాయి తనిఖీలు నిర్వహిస్తున్నారు అనే విషయం తెలియవలసి ఉంది.జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ఉన్నతాధికారులు ఏ చర్యలు తీసుకుంటారు అనేది చూడవలసి ఉంది.

# లక్ష్య సాధనతో ముందుకు వెళ్లాలి : ఎమ్మెల్యే రోషన్ కుమార్



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** ధర్మాజీ గూడెంలో అనన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురు పూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి సరైన లక్ష్యాన్ని ఎన్నుకోవాలి అది సాగించే దిశగా ప్రయాణం ఉండాలని నిబద్ధతతో, క్రమశిక్షణతో,ముందుకు సాగినప్పుడు లక్ష్య సాధన సులభతరం అవుతుందని విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనన్య పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి, ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు,కార్యకర్తలు, అనన్య విద్యాసంస్థల డైరెక్టర్ బొల్లిన రాంబాబు,కరెస్పాండంట్ సీత రత్నకుమారి, అడ్మినిస్ట్రేషన్ వింగ్ ఓబిళ్లనేని పుల్లారావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువులను సన్మానించిన విద్యార్థులు



**కైకలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజీ రాష్ట్ర పతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని కళాశాలలో చదువుతున్న డిగ్రీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత తో పాటు ఇటీవల పదవి విరమణ చేసిన అధ్యాపకులు నల్లూరి శ్రీనివాసరావు, ఉదయ ప్రకాష్ ను దుస్సాలువా తో సన్మానం చేశారు.అనంతరం విద్యార్థిని కుమారి కమలిని నృత్య ప్రదర్శన అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన శ్రీలత మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో గురువు స్థానం అత్యంత ప్రధానమైనది గురువు లేనిదే ఏ వ్యక్తి పరిపూర్ణత సాధించలేడని అందుకే విద్యార్థులు గురువులను గౌరవించే సాంప్రదాయాన్ని అలవర్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అడపా కేదరి,ఉదయ ప్రకాష్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ లైసెన్స్డ్ పోర్టర్స్ సమస్యలు పరిష్కరించాలి

– ఏఐటీయుసి నగర అధ్యక్షులు కృష్ణమాచార్యులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ది ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ ఏలూరు శాఖ సమావేశం తమ్మిశెట్టి రమణయ్య అధ్యక్షతన కొత్త బస్టాండ్ నందు జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటీయుసి నగర అధ్యక్షులు కొంపల్లి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్స్ పోర్టర్స్ ఆర్టీసీ కార్గో విభాగం నందు పనిచేస్తూ కార్గో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఏళ్ల తరబడి ఈ రంగంలో సరుకులు ఎగుమతి దిగుమతులు చేసి అనేకమంది కార్మికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని విచారం వ్యక్తం చేశారు.కార్మికుల సంక్షేమం కోసం హెల్త్ కార్డులు ఇచ్చి,ఈఎస్ఐ,పీఎఫ్ వంటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.యూనియన్ గౌరవ అధ్యక్షులు ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ తరాలుగా లైసెన్స్ పోర్టర్స్ ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏలూరు కొత్త బస్టాండ్ కార్గో పాయింటు నందు షెడ్డు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వేముల వెంకటేష్,చంద్రగిరి ప్రశాంత్,యేసు రాజు,వేములు సాయిరామ్,కొమ్మిరి దుర్గ రాజు,తురక వెంకట రమణ,గాలి అంజి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

**– ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే రైతు ఆత్మహత్యలకు కారణం**

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్ :** రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చే ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం సంఘటితంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎం.నాగులపల్లి లోని కూరగాయల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ షెడ్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల మహాసభను ఆ సంఘం మండల అధ్యక్షులు బోయపాటి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచకంగా రైతు సంఘం జెండాను నందమూరి త్రినాథ్ ఎగరవేశారు. రైతు ఉద్యమ నేత అమరజీవి రుద్రరాజు సత్యనారాయణ రాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. రైతాంగ సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించిందని విమర్శించారు.

ప్రభుత్వాల విధానాలు ఫలితంగానే రైతుల వ్యవసాయం నష్టాల్లో ఉందని, ఫలితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చడం దుర్మార్గమని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ తాడిపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మానుకొండ వీర్రాజు, డివైఎఫ్ఐ మండల నాయకులు పోలుకొండ నాగరాజు మాట్లాడుతూ రైతులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించారు.

– రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

– రైతు సంఘం ద్వారకాతిరుమల మండల అధ్యక్షులుగా బోయపాటి సత్యనారాయణ,కార్యదర్శిగా గుర్రం రాంబాబు,ఉపాధ్యక్షులుగా నందమూరి త్రినాథ్,జె.మంగమ్మ, సహాయ కార్యదర్శిగా తూంపాటి మురళీకృష్ణ,గుర్రం పాపారావు మరో 5గురు కమిటీ సభ్యులుగా నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఈ కార్యక్రమంలో తమ్మిన రవి,యాగంటి శ్రీనివాస్, భూక్య సోనీ,బి నాగమణి పాల్గొన్నారు.

## 30 ఏళ్ల అనుబంధం : జనసేన నేతతో పోలిశెట్టి





**హైదరాబాద్ / నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సరిగ్గా 30 ఏళ్ల క్రితం నరసాపురం నియోజకవర్గం జనసేన యువ నాయకుడు పోలిశెట్టి శ్రీనివాస్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబుతో దిగిన ఫోటో హాట్ టాపిక్‌గా మారింది. నాగబాబు నివాసం మద్రాసులో కలిసి 30 ఏళ్ల క్రితం పోలిశెట్టి శ్రీనివాస్ ఫోటో దిగారు.

వీరికి దగ్గర బంధుత్వం ఉండటంతో అప్పటినుండి స్నేహపూర్వకంగానే కొనసాగుతున్నారు. శుక్రవారం ఆ ఫోటోను చూసిన నాగబాబు మరలా అలాగే ఫోటో దిగుదామని శ్రీనివాస్‌తో చెప్పి ఇద్దరూ కలిసి ఫోటో దిగారు. ఇటువంటి సందర్భం కలగడం నా అదృష్టంగా భావిస్తున్నానని శ్రీనివాస్ అన్నారు.మధ్యలో పలుమార్లు కలిసినా ఇటువంటి అద్భుతమైన సందర్భం రాలేదని,స్వచ్ఛమైన ఆయన చిరునవ్వు,మంచి మనస్సుతో ఆప్యాయతగా మాట్లాడిన తీరు ఎప్పటికీ మరువలేనిదని ఆయన అన్నారు.అక్క ఝాన్సీ గారి గురించి,మా అన్నయ్య సతీష్ గురించి చుట్టాలందరి గురించి ఎలా ఉన్నారని నాగబాబు ఆప్యాయంగా ఆరా తీశారని ఇటువంటి అరుదైన ఘటన జరగటం ఎంతో సంతోషకరమని శ్రీనివాస్ తెలిపారు.

## ఐదుగురు జూదగాళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** రూరల్ మండలం మెట్టుప్పరగూడెం ప్రాంతంలో జూదం ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి 28,200 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ రవికుమార్ తెలియజేశారు.

ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురును గుర్తించినట్లు వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ ఘటనలో రూరల్ ఎస్సై ప్రసాద్,వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల సరఫరాలో లోపాలు జరిగినట్లు గుర్తిస్తే ఏ ఒక్కరిని వదిలేది లేదు

**– వ్యవసాయ శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఎరువుల నిల్వలు తక్కువగా ఉన్న సొసైటీలకు వెంటనే యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువుల లభ్యత, సరఫరాలపై వ్యవసాయాధికారులతో శుక్రవారం కలెక్టరేట్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీలో వ్యవసాయాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల న్నారు. ఎరువుల నిల్వలు తక్కువగా ఉన్న పెదపాడు ,పెదవేగి,ఏలూరు, దెందులూరు, కలిదిండి,ముదినేపల్లి, బుట్టగూడెం, చింతలపూడి, ఆగిరిపల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు తాడేపల్లిగూడెం నుండి వస్తున్న 500 టన్నుల యూరియాని ఆయా మండలాలలోని సొసైటీలకు, డీలర్లకు అత్యవసరంగా శుక్రవారం సాయంత్రానికే పంపించాలని, మిగిలిన సోసియేటీలు, డీలర్లకు ఎరువుల పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధి కారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మండల పరిధిలో ప్రస్తుత ఎరువుల నిల్వలు,రానున్న వారానికి అవసరమైన ఎరువుల వివరాలను మండల వ్యవసాయాధికారి వారీగా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో ఎరువులు పారదర్శకంగా ప్రణాళికాబద్ధంగా సరఫరా జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎరువుల సరఫరాలో జిల్లాలో ఎక్కడైనా అధిక మోతాదులో పంపిణీ చేసిన సంఘటనలను గుర్తిస్తే వెంటనే వాటిపై పూర్తిస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రైవేట్ డీలర్ల వద్ద పెద్దమొత్తంలో యూరియా నిల్వలు లేకుండా ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.ఎరువుల సరఫరాలో ఎక్కడైనా లోపాలు జరిగినట్లు గుర్తిస్తే ఏ ఒక్కరినీ వదిలేది లేదని,వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. డీలర్ల వద్ద ఎరువుల రైతులందరికీ వారికి అవసరమైన ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని,మోతాదుకు మించిన ఎరువులు రైతులు వినియోగించ కుండా,ఎరువుల అధిక వినియోగం వలన కలిగే అనర్ధాలను రైతులకు తెలియ జేయాలన్నారు. జిల్లాలో అవసరమైన ఎరువులు నిల్వలు ఉన్నాయని, ఎటువంటి ఆందోళన చెందవద్దని రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఎరువులు పంపిణీలో ఎటువంటి సమస్యలు లేకుండా మార్క్ ఫెడ్ శాఖతో సమన్వయం చేసుకుని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు.

కల్తీ ఎరువుల బారిన రైతులు పడకుండా గుర్తింపు పొందిన దుకాణాలలో మాత్రమే కొనుగోలు చేసి బిల్లులను తప్పనిసరిగా అడిగి తీసుకొవాలని రైతులకు తెలియజేయాలన్నారు. వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా,డిసివో శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారులు, మార్క్ఫెడ్ అధికారులు టెలీకాన్ఫెరెన్స్ లో పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడికి తీవ్ర గాయాలు

**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** స్థానిక పాలగూడెం రహదారిలో రోడ్డు ప్రమాదం శుక్రవారం చోటుచేసుకుంది.ఏలూరు నుండి పోతునూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు అటుగా స్కూల్‌కి వెళ్తున బాలుడిని ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వైద్యం నిమిత్తం 108 అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది






**– సర్వేపల్లి రాధాకృష్ణన్ నివాళులు అర్పించిన ఎమ్మెల్యే,జిల్లా ఎస్పీ,జేసి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం – 2025 సందర్భంగా నిర్వహించిన గురు పూజోత్సవం కార్యక్రమం ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.పి.ఎస్ కిషోర్,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,నగర పాలక సంస్థ కో ఆప్షన్ మెంబర్ ఎస్.యం.ఆర్.పెదబాబు తదితరులు పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మా తెలుగుతల్లికి మల్లెపూదండ ప్రార్ధన గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా ఎస్పీ కెపిఎస్ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా 28 మంది ప్రధానోపాధ్యాయు లు,స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను సత్కరించారు. స్కూల్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కింద జిల్లాలోని బెస్ట్ 5 స్కూల్స్ కింద పెదవేగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,సెయింట్ థెరీసా బాలికోన్నత పాఠశాల, ఏలూరు ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మున్సిపల్ హై స్కూల్,పెదపాడు మండలం పుట్లూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్‌లకు అవార్డులను అందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పాత్రను ఉపాధ్యాయులు పోషిస్తున్నారన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదనీ,సమాజంలో భగవంతుడు తర్వాత పూజింపబడేవారు ఒక ఉపాధ్యాయులేనని ఆయన పేర్కొన్నారు.తన బాల్యం నుంచి ఈ స్థాయికి వచ్చేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉంటానన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 5వ తేదీ అంటేనే ఒక పండుగని,ఆరోజు మనలో విజ్ఞాన జ్యోతులు వెలిగించిన ఉపాధ్యాయులు గుర్తు కొస్తారని ఆమె పేర్కొన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శాల నుంచి ఎందరో స్ఫూర్తి పొందుతున్నా రన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ ,నీతి నిజాయితీ, మానవత్వం సృజనాత్మకత,ఆలోచన శక్తి ,నైతిక విలువలు అందిస్తు బాల బాలికలను బావి భారత పౌరులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారన్నారు. మరెందరో ఉపాధ్యాయులు ఏ వన్ వినియోగం, వివిధ వినూత్న పద్ధతుల్లో బోధన చేస్తూ విద్యార్థులను విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్ది తున్నారన్నారు. తొలుత గండికోట రాజేష్ శిష్య బృందం కూచిపూడి నృత్యాలు చేసారు. ఈ కార్యక్రమంలో డిఈఓ యం.వెంకటలక్ష్మమ్మ, జడ్పీ సీఈఓ శ్రీహరి, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటప్పయ్య,పలువురు యం.ఈ.వోలు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉండి మానవత ఆధ్వర్యంలో గురుపూజోత్సవం వేడుకలు



**ఉండి మేజర్ న్యూస్. :** ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మహోమహోపాధ్యాయుడైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయదినోత్సవంగా జరుపుకోవటం ఉపాధ్యాయుల అదృష్టమని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఉండి మండల ప్రెసిడెంట్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు.ఉండి మండలం కలిసిపూడిలో మానవత సంస్థ ఆధ్వర్యంలో గురుపుజోత్సవం వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా భారతరత్న సర్వేపల్లి రాధా కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.మండల కో ఛైర్మెన్, దాత, ఎంపిటిసి సభ్యులు దంగేటి రామలింగేశ్వరావు మాట్లాడుతూ గురువుల ఔనత్యం ప్రతీ ఒక్కరు గుర్తుచేసికోవాలి అన్నారు.విశ్రాంతఉపాధ్యాయులు కె.వి.సత్యనారాయణ, కె.కృష్ణమూర్తి, డాక్టర్ గాదిరాజు రంగరాజులను సత్కరించారు. సత్యనారాయణ, కృష్ణమూర్తి మాట్లాడరు. మానవత సంస్థ సభ్యులు మాన్యం వాసు తదితరులు పాల్గొన్నారు.

## స్వీపర్లు,ఆయాల పెండింగ్ జీతాలు చెల్లించాలి : సిపిఎం డిమాండ్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** మున్సిపల్ స్కూల్లో పని చేస్తున్న ఆయాలు, స్వీపర్లకు పెండింగ్లో ఉన్న జీతాలను ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో మున్సిపల్ స్కూల్ స్లీపర్లు, ఆయాలు జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జరిగింది.ఈ సమావేశానికి సందం ఉమామహేశ్వరి సిహెచ్ ధనలక్ష్మి అధ్యక్షులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న హైస్కూల్ ఎలిమెంటరీ స్కూల్సో పనిచేస్తున్న సిబ్బందికిపెండింగ్లో ఉన్న పది నెలలు జీతాన్ని విడుదల చేయాలన్నారు.ఆయాలకు స్లీపర్స్కు జీతాలను స్కూల్ హెచ్ఎం అకౌంట్లో కాకుండా వారి వారి అకౌంట్లోకె మున్సిపల్ ఆఫీస్ ద్వారా జీతాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలి నాగమణి, జి లక్ష్మీ జ్యోతి, కోయిల సూర్యవతి, పున్నమి ఉమాదేవి, కొల్లాటి దేవి,అద్దంకి పద్మ,షేక్ సాలియా బేగం, ఉయ్యూరు సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల స్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణస్వీకారం



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామి వారి దేవస్థానంలో (పెళ్లిళ్ల గుడి) శుక్రవారం నూతన ట్రస్ట్ బోర్డ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఈవో కొండవేటి రామచంద్రరావు నూతన ట్రస్ట్‌బోర్డ్ సభ్యులచే ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన ట్రస్ట్ బోర్డ్ సభ్యులందరూ కలిసి రామవరపు శ్రీరామ్ ని ఏకగ్రీవంగా నూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గా ఎన్నుకున్నారు.ట్రస్ట్ బోర్డు సభ్యులుగా అడ్డాల దుర్గాభవాని, కొమ్ము వెంకటరావు,జక్కం దుర్గా నాగేశ్వరరావు, సింగారపు సుబ్బు, జట్ల నాగేశ్వరరావు, బస్వాని నాగమణి, కరినేని ఉమామహేశ్వరి, సంసాని పద్మావతి ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం సభ్యులు అష్ట బుధవార ప్రదక్షణ దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మాట్లాడుతూ 8 బుధవారాలు, స్వామివారికి ప్రతివారం 8 ప్రదక్షిణాలు చేసి,ఆఖరి వారం స్వామివారికి పూజ చేయించుకుంటే భక్తుల కోరికలు నెరవేరతాయని కావున ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆలయాన్ని మరింత అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అంగర శ్రీధర్,ఎక్స్ అఫీషియల్ మెంబర్గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలోఆలయ భక్తులు పాల్గొన్నారు.